నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
మంగళవారం అక్టోబర్15, 2024

జర్నలిస్టు సుభాష్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-నయీంనగర్

సీనియర్ ఆంధ్రజ్యోతి జర్నలిస్టు నాయకపు సుభాష్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి రాజు, పాడేటి అశోక్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం సుభాష్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలియగానే సుభాష్ పార్థీవ శరీరాన్ని సందర్శించి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మితభాషి సుభాష్ రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా అంకితభావంతో పని చేశారన్నారు. జర్నలిస్టు యూనియన్ నాయకుడిగా సేవలందించిన సుభాష్ మృతి జర్నలిస్టులను కలచి వేసిందన్నారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

ధర్మారంలో రాత్రి వేళలో పికెటింగ్

నవతెలంగాణ-గీసుగొండ



దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదంతో ధర్మారం గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గీసుగొండ పోలిస్ స్టేషన్ పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. ధర్మారం గ్రామంలో జనాలను గుమిగూడకుండా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ మహేందర్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఈ పికెటింగ్ ఉద్రిక్తత నుంచి బయట పడే వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కుమార్,స్టేషన్ సిబ్బంది వున్నారు.

మత్స్య కారుల నిరసన

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో సోమవారం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సందర్భంగా మత్స్యకారులు నిరసన, ధర్నా చేపట్టారు. సత్య నారాయణ ఫిషరీస్ చేప పిల్లల పంపిణీ సంస్థ ప్రభుత్వం ఇచ్చిన సరైన ప్రమాణాల మేరకు చేప పిల్లలను ఇవ్వటం లేదని మత్స్యకారులు ఆరోపిస్తూ నిరసన తెలిపారు. ఈ క్రమంలో వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి మండలాలకు చెందిన దాదాపు 68 సొసైటీల గ్రామాలకు చెందిన మత్స్యకార సొసైటీ సభ్యులు వెనుతిరిగి వెళ్లారు.

డీఎంఏ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ సందర్శనకు వచ్చిన డీఎంఏ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు, మున్సిపల్ యూనియన్ కార్యదర్శులు టీ. ఉప్పలయ్య, జన్ను ప్రకాష్ మాట్లాడుతూ వరంగల్ కార్పొరేషన్‌లో పారిశుధ్య, అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న 14రకాల లోకల్ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, ఖమ్మం, కరీంనగర్‌లో లాగా జవాన్లకు రూ.19,500 వెంటనే ఇవ్వాలని, యూని ఫామ్స్, పిపి కిట్స్, 90మంది మలేరియా కార్మి కులను ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని చెప్పారు. 452 మంది కార్మికులకు, హార్టికల్చర్ కార్మికులకు రూ.16600 అమలు చేయాలని, స్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై కమిషనర్‌తో మాట్లాడతానని డీఎంఏ గౌతమ్ తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సింగారపు బాబు, జీవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రానికి చెందిన కంది వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్య నారాయణరెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త రాజిరెడ్డి, కుమారులు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కూతురు ఇందిర, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జున్నుతుల మహేందర్‌రెడ్డి, మట్ట బిక్షపతి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-ఖానాపురం



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఐఈఆర్ యాప్ సాకారంతో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ట్రాక్ చేసి తిరిగి బాధితులకు అప్పగించవచ్చని ఎస్ఐ సిహెచ్ రఘుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ఖానాపురం మేజర్ గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో సెల్ ఫోన్ పోగొట్టుకున్నారు. అనంతరం వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రఘుపతి సీఐఈఆర్ యాప్ సాకారంతో ఫోన్ ఆన్ చేయగానే యాప్ ద్వారా అందిన సమాచారంతో ఫోన్ సేకరించి తిరిగి బాధితురాలికి సోమవారం అందించినట్లు వారు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో చేయాలి

సీనియర్ ఉపాధ్యాయుడు కొండపర్తి సదానందం

నవతెలంగాణ-ములుగు



ఉపాధ్యాయ వృత్తిని వృత్తి నిబద్ధతతో అంకితభావంతో పని చేసి మంచి టీచర్లుగా గుర్తింపు తెచ్చుకోవాలని సీనియర్ ఉపాధ్యాయుడు కొండపర్తి సదానందం సూచించారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామ పంచాయతీ మీటింగ్ హాల్లో కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఎండీ సర్వర్ అహ్మద్ అధ్యక్షులు, కలాం ఫౌండేషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సీనియర్ ఉపాధ్యాయుడు కొండపర్తి సదానందం హాజరై మాట్లాడారు. విద్య పరమావధిగా భావించి ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలు రాసి టెట్, డీఎస్సీలలో రాణించి ఉత్తమ ర్యాంకులు సాధించి ఉమ్మడి లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ పరిధిలో 13మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా నియామకమై పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి చేపట్టి విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన కొండ శ్రీకాంత్, పబ్బ రమేష్, బస్వోజు మమత, పోలోజు ప్రశాంత్, బీరెల్లి అశోక్, పెంట సజన, దొడ్ల శతి, నక్కరాజు, గౌని సతీష్, పబ్బరాజు, పుప్పాల బేబీ, బీరెల్లి సమ్మయ్య, గోగు రాజస్వామిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, అంబేద్కర్ వాది కొత్త పెళ్లి ఆనందం, జెన్కో కార్మిక సంఘం అధ్యక్షులు అల్లం ఓదెలు, అభ్యర్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై స్పష్టతనివ్వాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ హకీం నవీన్ డిమాండ్ చేశారు. సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో హకీమ్ నవీద్ మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదలపై గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మూడేండ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడంతో సర్టిఫికెట్స్ తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.

నూతన ఉపాధ్యాయులకు నేడు పాఠశాలల కేటాయింపు కౌన్సెలింగ్

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లాలో డీఎస్సీ 2024 ద్వారా నియామకం అయిన నూతన ఉపాధ్యాయులకు నేడు (మంగళవారం) ఉదయం 10.30 గంటలకు నుండి పోస్టింగ్ (పాఠశాలల కేటాయింపు) కోసం కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి జి పాణిని సోమవారం తెలిపారు. ఇటీవల యల్‌బి స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు నేడు తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లిలో ఒరిజినల్ నియామక పత్రం, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని హాజరు కావాలని తెలిపారు. వీరికి మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలకు పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్, పండిట్, వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ ఉదయం 10.30గంటల వరకు హాజరు కావాలని, ఎస్జిటి లు మధ్యాహ్నం 12.00 గంటల వరకు హాజరు కావాలని తెలిపారు. కౌన్సెలింగ్‌కి హాజరు కానీ వారికి మిగిలిపోయిన ఖాళీలలో పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వబడతాయని తెలిపారు. ఖాళీల వివరాలు, మెరిట్ వివరాలు అన్ని కూడా జిల్లా విద్యాశాఖ కార్యాలయ నోటీసు బోర్డులో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

'కొండా' రచ్చతో కాంగ్రెస్‌లో గందరగోళం

వరుస సంఘటనలతో హై టెన్షన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గీసుగొండ పోలీసుస్టేషన్‌కు స్వయంగా వెళ్లి తన అనుచరులను ఎందుకు అదుపులోకి తీసుకు న్నారని ప్రశ్నించడం హాట్ టాపిక్‌గా మారింది. ఆదివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న గీసుగొండ పోలీసు కానిస్టేబుల్ బిక్షపతిపై పలువురు వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడికి పాల్పడిన పిట్టల సునీల్ ఎమ్మెల్యే 'రేవూరి' వర్గీయుడని ప్రచారం జరుగుతుంది. వరుస సంఘటనలతో గీసుగొండలో హైటెన్షన్ నెలకొంది.

శాసనసభ ఎన్నికలనంతరం పరకాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ మధ్య తీవ్ర విభేధాలు తలెత్తాయి. తొలిసారి 'రేవూరి'కి స్వయంగా ఫోన్ చేసి తన అనుచరుడిని ఎందుకు ఇబ్బందిపెడుతున్నారని ప్రశ్నిస్తూ మాట్లాడిన కాల్ లీక్ కావడం కాంగ్రెస్‌లో వర్గ పోరును బహిర్గతం చేసిన విషయం విదితమే. ఇదే క్రమంలో మా మద్దతు లేకుండానే పరకాలలో గెలిచారా ? అంటూ 'రేవూరి'ని ప్రశ్నించడం చర్చనీ యాంశంగా మారింది. ఈ క్రమంలో ఇద్దరు నేతల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరాయి. గీసుగొండ మండలం మంత్రి సురేఖ సొంత మండలం కావడం, గతంలో పరకాల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించడంతో ఆ నియోజకవర్గంలో తరుచూ మంత్రి జోక్యం చేసుకుంటుండడం ఎమ్మెల్యే 'రేవూరి'కి తలనొప్పిగా పరిణమించింది. దీంతో ఈ వ్యవహారం టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీక రించిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు సమస్యగా తయా రైంది. త్వరగా సమస్యను పరిష్కరించి ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదర్చని పక్షంలో ఈ విబే ధాలు మరింత తారాస్థాయికి చేరే అవకాశం లేకపోలేదు.

'రేవూరి' వర్గీయుడిపై దాడి

గీసుగొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అనుచరుడు పిట్టల అనిల్‌ను కొన్ని రోజుల క్రితం మంత్రి కొండా అనుచరులు కొట్టారు. ఆయన ఇంటిపై దాడి చేసి వస్తువులు చిందరవందర చేసి దౌర్జన్యం చేశారు. దసరా పండుగ సందర్భంగా ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఫోటో లేకుండా మంత్రి సురేఖ వర్గీయులు ఏర్పాటు చేయడం గొడవకు దారితీసింది. ఈ క్రమంలో ఆ ఫ్లెక్సీని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చింపేశారు. దీంతో మంత్రి కొండా సురేఖ వర్గీయులు ఆ ఫ్లెక్సీని 'రేవూరి' అనుచరులే చించేశారని ధర్మారం వద్ద నర్సంపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో పిట్టల అనిల్‌పై దాడి జరిగిన సంఘటనలో బాధితుడిచ్చిన ఫిర్యాదు మేరకు పలువురు మంత్రి సురేఖ అనుచరులను అదుపులోకి తీసుకొని పోలీసు అధికారులు కొట్టినట్లు 'కొండా' వర్గీయుల ఆరోపణ. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖకు విషయం తెలియగానే నేరుగా గీసుగొండ పోలీసు స్టేషన్‌కు బయలుదేరారు. వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడం, ఈ ఆందోళనల నేపథ్యంలో మంత్రి ఆటోలోనే పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడే వున్న ఇన్స్‌పెక్టర్ మహేందర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నా అనుచరులను పండుగ రోజున అదుపులోకి తీసుకువచ్చి కొట్టడం ఏమిటీ ? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హుటాహుటిన గీసుగొండ పోలీసు స్టేషన్‌కు చేరుకొని మంత్రితో మంతనాలు జరిపారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు.'కొండా' అనుచరులను డిసిపి రవీందర్, సిఐ మహేందర్ తీవ్రంగా కొట్టారని మంత్రి వర్గం ఆరోపిస్తుంది.

వరుస సంఘటనలతో హై టెన్షన్

గీసుగొండ మండలంలో వరుస దాడులతో హైటెన్షన్ నెలకొంది. ఆదివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న కానిస్టేబుల్ భిక్షపతిపై పలువురు దాడి చేయడం మరింత ఉద్రిక్తతను పెంచింది. కానిస్టేబుల్ బిక్షపతి ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదైనట్లు సమాచారం. ఇప్పటికే పిట్టల అనిల్‌ను మంత్రి వర్గీయులు కొట్టారనే ఫిర్యాదు మేరకు ఉద్రిక్తత నెలకొనడం, దాడికి పాల్పడిన మంత్రి వర్గీయులను అదుపులోకి తీసుకోవడంతో స్వయంగా మంత్రే పోలీసు స్టేషన్‌కు రావడం మండలంలో తీవ్ర ఉద్రిక్తతను పెంచింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి పోలీసు కానిస్టేబుల్‌పై దాడి జరగడం ఈ ఘటనకు ఎమ్మెల్యే 'రేవూరి' అనుచరుడు పిట్టల సునీల్ కారకుడని ప్రచారం జరగడం మరింత ఘర్షణ వాతావారణాన్ని పెంచింది. వరుస సంఘటనలు మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిల మధ్య మరింత అగాధాన్ని పెంచింది. ఈ వ్యవహారంపై అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దకపోతే పార్టీ బజారునపడి ప్రతిష్ట మంటకలిసే అవకాశముంది. మంత్రి స్వయంగా ఇన్స్‌పెక్టర్ కుర్చీలో కూర్చోవడం తప్పు కాకపోయినా ఉద్రిక్త వాతావరణలో స్వయంగా మంత్రి పోలీసు స్టేషన్‌కు వెళ్లడం పరిస్థితిని మరింత ఉద్రిక్తతను పెంచినట్టయ్యింది. ఈ వ్యవహారంపై టిపిసిసి, మరోవైపు ప్రభుత్వ పెద్దలు కూడా దృష్టి సారించి నష్టనివారణ చర్యలు చేపట్టినట్లు సమాచారం.

నష్టపోయిన పంటలకు రూ.50వేలు పరిహారమివ్వాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సాగునీరు అందక ఎండిన పంట పొలాలకు ప్రభుత్వం ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని లక్నవరం చెరువు ఆయకట్టు నీరందక ఎండిన పంట పొలాలను సీపీఐ(ఎం) బందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతులతో వెంకటరెడ్డి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద శ్రీరామ్ పతి కాలువ చివరి ఆయ కట్టు దాదాపు 150ఎండిపోయిందని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. శ్రీరామ్ పతి కాలువ నీరు చివరి ఆయకట్టు నీరు అందలేదని చివరి ఆయకట్టుకు నీరు అందక ముందే కాల్వ గండి పడి రైతుల పొలాలు ఎండిపోతున్నాయన్నారు. శ్రీరాం పతి కాలువ నుండి అక్రమంగా 250మోటార్లతో అక్రమ సాగు చేయడం వల్ల వాస్తవ ఆయకట్టుకు రైతులకు నీరు అందడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో కాలువల మరమ్మత్తులు చేపట్టలేదని, ఈ విషయంపై అప్పటి ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని సీతక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం సీతక్క మంత్రిగా ఉండి కాలువల మరమ్మతులకు డబ్బులు కేటాయించకపోవడం దురదృష్టకరన్నారు. వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. అధికారులు ఎండిపోయిన పంటలు పరిశీలించి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పొదిళ్ల చిట్టిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రైతులు రసపుత్ రవి, పుప్పాల రాజన్న, మారబోయిన సారయ్య, కోటి బానోతు బాలు శ్రీను తదిత రైతులు పాల్గొన్నారు.

శుద్ధమైన తాగునీటిని సరఫరా చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు

నవతెలంగాణ-వరంగల్



బల్దియా పరిధిలో కాలనీలకు తాగునీటి సరఫరా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు కోరారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సీపీఐ (ఎం) రామన్నపేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగారపు బాబు మాట్లాడుతూ నెలరోజుల నుండి రామన్నపేట, ఓఎస్ నగర్, పాపయ్యపేట చమన్, రఘునాథ నగర్ తదితర కాలనీలలో బల్దియా అధికారులు మురుగు నీరు సరఫరా చేస్తున్నారని, వెంటనే శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కలుషితమైన నీరు సరఫరా చేయడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు వినతి పత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఆరూరి కుమార్, చెవుల శ్రీనివాస్, రంగరాజ విజయ, కందుకూరి రమేష్, లక్ష్మణ్, దామెర శ్రీనివాస్, రేణుక, వీర స్వామి, నరేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వర్గాలకు ఆజ్యం పోయొద్దు..

వర్గాలు లేవు.. అంతా ఒకటే వర్గం

నవతెలంగాణ-గీసుగొండ



సొంత మండలం అంటూ గీసుగొండలో వర్గ విభేధాలకు మంత్రి కొండా తెరపడం సరికాదని, ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీమగాని సౌజన్య అన్నారు. ఆదివారం ఫ్లెక్సీల తగాదాలలో మంత్రి కొండా సురేఖ గీసుకొండ పోలీస్‌స్టేషన్ సందర్శించడంపై సోమవారం మండల కేంద్రంలో తుమ్మనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి సౌజన్య, మండల నాయకులు వీరగోని రాజుకుమార్ మాట్లాడారు.

గతంలో కూడా కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయని,అప్పుడు మంత్రి కనపడలేదని అన్నారు. దెబ్బలు తాకిన బాధితున్ని పరామర్శించకుండా, కొట్టిన వారి కోసం స్వయంగా స్టేషన్ నుంచి బయటికి తీసుకు వచ్చే ప్రయత్న చేయడం సబబు కాదన్నారు. సొంత మండలాన్ని అభివృద్ధి చేయాలని కానీ, భ్రష్టు పట్టించే పనులు చెయొద్దన్నారు. వర్గాల ఏర్పాటు ప్రక్రియ ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. గతం మీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డామని వారు గుర్తు చేశారు. పరకాలలో రేవూరికి టిక్కెట్ రావడంతో వారి గెలుపు కోసం కష్టపడి వారిని గెలిపించుకున్నామని అన్నారు. రేవూరి ఎమ్మెల్యేగా వుండటం వలన ప్రతి కార్యకర్త ధైర్యంగా వారి పనులు చేసుకుంటున్నారని తెలిపారు. కొట్టిన వారు, గాయాలపాలైన వారు కాంగ్రెస్ కార్యకర్తలేనని, పార్టీ అధిష్టానం ఇది గమనించి సమన్వయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల అధికార చాడ కొమురారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, మండల నాయకులు మరెడ్డి, యూత్ అధ్యక్షుడు రుద్ర ప్రసాద్, మధాసి రాంబాబు, గోపాల్, పతిపాక రవీందర్, డివిజన్ నాయకులు దూపాకి సంతోష్, కేదాసీ మోహన్, దశారపు సారయ్య మాజీ సర్పంచులు కవిత, బాబు, గోనె మల్లారెడ్డి, కుమారస్వామి, కునమల్ల అనిల్, వంచనగిరి మాజీ ఎంపీటీసీ సారంగం తదితరులు పాల్గొన్నారు.

వాహన మరమత్తుల్లో జాప్యాన్ని నివారించాలి

అధికారులతో మేయర్ సమీక్ష

నవతెలంగాణ-వరంగల్



పారిశుధ్య వాహన మరమ్మత్తులలో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ చాంబర్లలో పారి శుధ్య వాహన మరమత్తులు, పెండింగ్, వాటి స్థితిగతులపై ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్షించి పటిష్టంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహన మరమ్మతులలో జాప్యం వల్ల నగరంలోని చెత్త తరలింపులో ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున, రిపేర్ కోసం షెడ్డుకు వచ్చే వాహనాలను ఎప్పటిక ప్పుడు రిపేర్ అయ్యేలా శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులు సమష్టిగా పర్యవేక్షిస్తూ చర్యలు తీసు కోవాలని అన్నారు. అన్ని వాహనాల పీరియాడిక్ సర్వీసింగ్ దశలవారీగా నిర్వహించి మంచి కండి షన్లో ఉండేలా చూడాలని ఆదేశించారు.వాహనాల మరమ్మతుల టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయా లని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఈ.లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, ఈ.ఈలు నరేందర్, సంతోష్ బాబు, డీఈ లు కార్తీక్‌రెడ్డి, రాజ్‌కుమార్, రంగారావు, సారంగం, ఐటి మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

'మామిడిశెట్టి కోటి జన్మదిన వేడుకలు'

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి


జిల్లాకు చేరిన సీఎం కప్ క్రీడాజ్యోతి

ర్యాలీ ప్రారంభించిన శివసేరెడ్డి, జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్‌లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ సోమవారం ములుగు కు చేరుకుంది. క్రీడాజ్యోతి ర్యాలీకి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జెండా ఊపి ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, మాట్లాడుతూ త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి ఎక్కువ క్రీడాకారులు పాల్గొనేలా అవగాహన కల్పించడమే ముఖ్య లక్షమని అన్నారు. కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసంతో పాటు పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని అన్నారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు అట్టహాసంగా సుమారు 500మంది క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సాగింది. ములుగులో ర్యాలీ అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయలుదేరి వెళ్లిన క్రీడాకారుల అంతకుముందు ములుగు మండలం ఇంచెర్ల గ్రామం ఎర్రి గట్టమ్మ వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు అనువైన 38ఎకరాల స్థలాన్ని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, యువజన క్రీడల అధికారి తుల రవి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, క్రీడాకారులు, యువతి, యువకులు పాల్గొన్నారు.





వనదేవతలను దర్శించుకున్న 'మహ్మద్ జాఫర్'

నవతెలంగాణ-ములుగు

సమ్మక్క-సారలమ్మ వన దేవతలను తెలంగాణ టూ వీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్, జిల్లా జెఏసీ జిల్లా అధ్యక్షులు ముంజల భిక్ష పతితో కలిసి సోమవారం దర్శించు కున్నారు. అనంతరం సమ్మక్క-సారక్క వనదేవతల సన్నిధిలో తెలంగాణ టూ వీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పూర్వ పిడిఎస్యు ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు మహమ్మద్ జాఫర్ మాట్లాడారు. ములుగు జిల్లా కూడా సమ్మక్క సారక్క దయ వల్లే ఏర్పడిందని, ముంజాల బిక్షపతి గౌడ్ ములుగు జిల్లాకు సమ్మక్క సారక్క నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుడిని మంత్రి సీతక్క గుర్తించి ములుగు జిల్లాలో నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహమ్మద్ సాదీక్, మహమ్మద్ నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

ఓపిఎస్ పునరుద్ధరించాలని కేంద్రమంత్రికి వినతి



నవతెలంగాణ-సుబేదారి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టిఎన్జీవోస్ వినతి పత్రాన్ని అందించారు. హన్మకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టీఎన్జీఓస్ యూనియన్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్ అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించవలసిందిగా కేంద్రమంత్రిని వారిని కోరడం జరిగింది. ఉద్యోగుల ఇన్‌కమ్ టాక్స్ పరిధిని పెంచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా యావత్ హన్మకొండ జిల్లా ఉద్యోగులపక్షాన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కి అభినందనలు తెలుపుతూవారిని ఉద్యోగుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, హమీద్, రాజు, అనూప్, రాజీవ్, ప్రణయ్, మల్లేశం, హరినాథ్, ఆదర్శ్‌కుమార్, మహబూబ్, అభిషేక్, సాయి, శివలు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు జారీ చేయడంలో నిర్లక్ష్యం



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్ దరఖాస్తుదారులకు ఇప్పటి వరకు పెన్షన్లు మంజూరి చేయకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఏబీఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు వితంతువులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్‌రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వితంతు మహిళలకు అన్యాయం జరిగిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా వితంతువులకు అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక 4,000 పెన్షన్ ఇస్తామని ప్రకటించి, అధికారం చేపట్టి పదినెలలు గడిచిన కాలయాపన చేస్తుందన్నారు. కొత్త పెన్షన్ దరఖాస్తుదారులకు వెంటనే పెన్షన్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీస్కొని ఇచ్చిన హామీ ఇచ్చిన ప్రకారం రూ.4వేలు పెన్షన్ ఇవ్వాలని లేనియెడల రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, రాజు, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

డాక్టర్ సీటు సాధించిన హోంగార్డు కుమార్తె

- విద్యార్థి వర్షితను అభినందించిన సీపీ అంబర్ కిశోర్‌ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎంటీ విభాగంలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న గుంటికంటి కుమారస్వామి కుమార్తె వర్షిత కన్వీనర్ కోటాలో స్థానిక హంటర్‌రోడ్‌లోని కొలంబో వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సాధించింది. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ సీటు సాధించిన హోంగార్డు కుమార్తె ను వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధవహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.

కోతుల బెడద నుండి గ్రామస్తులను కాపాడాలి



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ముస్తాలపల్లి గ్రామంలో కోతుల బెడద కు శాశ్వత పరిష్కారం చూపించాలనీ పంచాయితీ కార్యదర్శి కరుణాదేవికి కి గ్రామంలోని యువత వినతి ఎత్రం అందజేశారు. కోతుల బెడదతో వృద్ధులు, చిన్నపిల్లలు బయటికి వెళ్లాలంటే బెంబేలెత్తుతున్నారు. ఇంటి తలుపులుతీస్తే చాలు ఇంట్లోచొరబడి ఏవి కనబడతే అవి తీసుకెళ్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామసభ ఏర్పాటు చేసి, దీనిని ప్రధాన అంశంగా లేవనెత్తి, గ్రామపెద్దల నిర్ణయాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధిలో యువత ముందు ఉండాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుడిపై దాడి హేయం



నవతెలంగాణ-దామెర

గీసుకొండ మండలం ధర్మారం లో కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు దసరా పండుగను పురస్కరించుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటోలు పెట్టకపోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్‌దామెర మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పిట్టల అనిల్‌పై కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు తీవ్రంగా దాడి చేశారని అతనిపై జరిగిన దాడి చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, కునాటి రామకృష్ణ, జన్ను రామచందర్, జక్కుల రవి, దామెర శంకర్, కిన్నెర కోటి, దుబాసి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల రక్షణలో బీఐఎస్ ముఖ్యపాత్ర

- సీసీఐ నేషనల్ సీనియర్ సెక్రటరీ డాక్టర్ పల్లెపాడు దామోదర్



నవతెలంగాణ-నయీంనగర్

వినియోగదారుల హక్కుల రక్షణలో భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ముఖ్య పాత్ర వహిస్తుందని ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), నేషనల్ సీనియర్ సెక్రటరీ డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. అక్టోబర్ 14 ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా జిల్లా వినియోగదారుల సలహా సంఘం హన్మకొండ రాంనగర్‌లో ఏర్పాటుచేసిన వినియోగదారుల చైతన్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులు, సరుకులను, రసాయనాలు మొదలుకొని, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, యంత్రాలు, సిమెంట్, ఇనుము, వెండి,బంగారాలు నగలు, గృహోపకరణాలు కుక్కర్లు, ఫ్రిడ్జిలు, ఏసీలు, ఓవెన్ లు, ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ తదితర వస్తువులను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బి.ఐ.ఎస్) వారి ప్రయోగశాలకు పంపించి వారి ఉత్పత్తుల స్వచ్ఛత ప్రమాణాలను సూచించే సర్టిఫికెట్ పొందవలసి ఉంటుందన్నారు. బీఐఎస్ వారు జారీచేసే సర్టిఫికేటులో ఒక ప్రత్యేకమైన కోడ్ నెంబర్‌ని జారీ చేయడం జరుగుతుందని ఐఎస్ఐ మార్క్ కలిగిన వస్తువులనే వినియోగదారులు కొనుగోలు చేయాలని, కనీస నాణ్యత ప్రమాణాలు కలిగిన వస్తువులకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మల్యాల మనోహర్ రావు, సభ్యులు ఇందిరా, కవిరాజ్, సతీష్, మంజుల, సాయితేజ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని వినతులను అందజేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, జిల్లారెవెన్యూ అధికారి వైవి.గణేష్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 52 వినతులు ప్రజల నుండి అందాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలి

- లాండ్రోమార్ట్ పోతన ట్రాన్‌ఫర్‌స్టేషన్‌ను పరిశీలించిన డీఎంఏ కమిషనర్ వీపీ.గౌతమ్
- ఐసీసీ సెంటర్ పనితీరును అడిగి తెలుసుకున్న డీఎంఏ



నవతెలంగాణ-వరంగల్

సమర్ధవంతంగా చెత్తనిర్వహణ చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి, డీఎంఏ (డైరెక్టరేట్ ఆఫ్‌మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్) వీపీ.గౌతమ్ అన్నారు. సోమవారం నగర పరిధి పోతననగర్‌లో గల లాండ్రోమార్ట్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్లను మేయర్ డీఎంఏతో పాటు బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్వహణ పనితీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధనిర్వహణకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లాండ్రో మార్ట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేయర్, డీఎంఏ యంత్రాల పనితీరును అడిగితెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ లాండ్రోమార్ట్‌లో రజక సంఘాలతో పాటు రజకసంఘానికి చెందిన స్వయం సహాయక మహిళ సభ్యులకు సుమారు 100మందికి ఉపాధి కల్పించడానికి చర్యలు చేపడుతున్నామని మేయర్ తెలిపారు. సెకండ్ ట్రాన్సర్ స్టేషన్ పనితీరును పరిశీలించి ఇండ్ల నుండి సేకరించిన చెత్తను కంపాక్టర్ బిన్‌లోకి పంపడంతో పాటు దశల వారిగా కొనసాగే తీరును పరిశీలించి పక్కాగా జరగడానికి పలు సూచనలు చేశారు. స్వచ్ఛఆటో ఓనర్‌కండ్రైవర్‌లతో చెత్త సేకరణ తరలింపు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ (ఐసిసిసి)ను పరిశీలించిన డీఎంఏ గౌతమ్ వాటి పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఐసిసిసి పనితీరును వివరించారు. డీఎంఏ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కెమెరాలు పోలీస్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి ఏసిటిఎస్, ఎన్ఫోర్స్‌మెంట్ సిస్టమ్‌ను పోలీసు లే మానిటరింగ్ చేయాలని ఇందుకోసం ఆ సిస్టమ్‌ను వారికి అప్పగించాలని డీఎంఏ కోరగా వారంలో అందజేస్తామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కోసం కేటాయించిన వాహనాలను వేరు చేయాలని వాహనం ట్రాన్సర్ స్టేషన్‌కు గాని డంప్ యార్డ్‌వెళ్లిన వాహనాలను బల్దియా అధికారులు ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని, వాహనాలకు సంబంధించిన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అందజేయాలని, జిడబ్ల్యుఎంసి నుండి మానిటరింగ్ కోసం అధికారిని కేటాయించి మానిటరింగ్ సజావుగా సాగేలా చూడాలని డిఎంఏ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎంఏ షాహీద్ మసూద్, అదనపు కమీషనర్ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఈలు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ ఓ రమేష్ ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేఖర్, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, గొడిశాల రవీందర్, ప్రసన్నరాణి ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ ఈఈ మహేందర్, డీఎంసి రజిత, రాణి, రేణుక, టీఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సుభాష్ మృతి తీరనిలోటు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా / హసన్‌పర్తి

సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ సోమవారం అకస్మిక గుండె పోటుకు గురై మృతి చెందారు. సుభాష్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి.వేణుమాధవ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కంకనాల సంతోష్ తీవ్ర సంతాపం తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సుభాష్ అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. జర్నలిస్టు యూనియన్ నాయకునిగా కొనసాగుతూనే పాత్రికేయునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి సమాజానికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళి



హనుమకొండ చౌరస్తా : సీనియర్ జర్నలిస్ట్, ఆత్మీయ సోదరుడు నాయకపు సుభాష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. ఉదయం తీవ్ర గుండె పోటుకుగురై చికిత్స పొందుతూ మరణించడంతో భీమారంలోని వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్‌గా ప్రజా సమస్యలపై అంకిత భావంతో పని చేసే వారని అలాంటి వ్యక్తి నేడు అకాల మరణం చెంది మన మధ్యలేడనే నిజాన్ని నమ్మలేకపోతున్నట్లు తెలిపారు.

వృత్తిపరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో సానిహిత్యంగా ఉండే వ్యక్తిని కోల్పోవడం చాలాబాధాకరమని తెలిపారు. సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరనిలోటన్నారు.అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థించారు.

ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణికి 58 వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వినతులను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుటకు ముందస్తు ప్రణాళికలు సిద్ధంచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో కంటే ఈసారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తంగా రెవెన్యూశాఖకి సంబంధించిన దరఖాస్తులువచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వాటిని పరిష్కరించాలని సూచించారు. ఎంజీఎం, సీకేఎం, ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జీఎం ఇండస్ట్రీస్, డిఆర్డిఓ పిడిల సమన్వయంతో మహిళా సంఘాలకు చేయూత నిచ్చే దిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, సూపరింటెండెంట్ రమేష్, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, వ్యవసాయశాఖ అధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో...

ప్రజావాణి వినతులను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్వినితానాజీవాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో కమిషనర్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాలవారిగా ఇంజనీరింగ్ 6,హెల్త్, సానిటేషన్ 5,ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)2, టౌన్ ప్లానింగ్ 39, మంచినీటి సరఫరా 4వినతులు, మొత్తం 56 వచ్చాయని తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటి వరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం,పెండింగ్‌లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, సిహెచ్‌ఓ రాజేశ్, హెచ్‌ఓ రమేష్, డిఎఫ్‌ఓ శంకర్‌లింగం, టిపిఆర్‌ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు.

నేవీరాడార్ ప్రాజెక్టును మైదానప్రాంతంలో ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ ప్రాజెక్ట్‌ను మైదాన ప్రాంతానికి తరలించాలని కొలిపాక ప్రకాష్ సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. అడవీలో ఉన్నటువంటి 12 లక్షల చెట్లు నరికి వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. దీనివలన వన్యప్రాణులు అంతరించిపోతాయి. అనంతగిరికొండల్లో పుట్టినటువంటి మూసీ నది అంతరించి పోవడానికి అవకాశం ఉంది. కావున నేవీ రాడార్ ప్రాజెక్ట్ దామగుండం అటవీ ప్రాంతంలో కాకుండా పర్యావరణానికి హాని చేయని మైదాన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సేవ్ దామగుండం జాక్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది .కలెక్టర్ల ద్వారా సీఎం మరియు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ వారికి తెలియజేస్తున్నారు దీనిలో భాగంగా నగరానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్ సోమవారం ఉదయం హనుమకొండ కలెక్టరేట్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి వారు సానుకూలంగా స్పందించి సీఎం, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ వారికి తెలియజేస్తామన్నారు.

దామెరలో ఇందిరమ్మ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-దామెర

మండలంలోని దామెర గ్రామంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దుర్శెట్టి బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశమై ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. పోతుల విజయ, మెరుగు జయ, కడెం నగేష్, దామెరకట్టయ్య, అమ్ముల రవికుమార్ లను ఎ న్నిక చేయడం జరిగిందని గ్రామపార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొద్దు ప్రవీణ్, పోతుల కొమ్మాలు, దామెర రమేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రానికి చెందిన 1997-98 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన పోతరబోయిన రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతి విషయాన్ని తెలుసుకున్న 1997-98 జెడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలకు చెందిన బ్యాచ్ మిత్రులు రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రుని కుటుంబ సభ్యులకు సహాయం చేసిన తోటి పదవ తరగతి బ్యాచ్ చొరవను గ్రామంలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఫారూఖ్, రాజెంద్రప్రసాద్, నాగేశ్వర్ రావు, ఈశ్వర్, రాజు, సర్దార్, రెహమాన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే అధికారంలోకి కాంగ్రెస్



నవతెలంగాణ-ఆత్మకూరు

కార్యకర్తల అందరి కృషితోనే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, ఏఎంసీ చైర్మన్ బీరం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ పరకాల అసెంబ్లీ నియోజకవర్గానికి నాయకుడు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అని, ఆయనకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత నాయకులకు ,కార్యకర్తల అందరిపై ఉందన్నారు. ధర్మారంలో జరిగిన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఫోటో పెట్టకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ కార్యకర్త అనిల్‌పై దాడి చేయడం బాధాకరమని దీన్ని ఖండిస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు కంచ రవికుమార్ పర్వతగిరి రాజు, మాజీ జెడ్పిటిసి అంబాటి రాజ స్వామి, నాయకులు పరికరాల వాసు, రేవూరి జైపాల్ రెడ్డి, ఏరుకొండ రవీందర్ , బోరిగం స్వామి , ఎంకతాల రవిందర్ శ్రీనివాస్ రెడ్డి కోడెపాక కుమారస్వామి, (చిరు) బాబుమియా, అల్వాల రవి , రవి యాదవ్, రాజేందర్ మొదలగు వారు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

ఇందిరమ్మ ఇళ్ల కమిటీ వెంటనే చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం జీ ఓ జారీ చేసింది. రాష్ట్రంలో 1వదశలో 4.50 లక్షల కొత్త ఇళ్ల నిర్మాణానికి ఇళ్లులేని పేదలకు రూ.5లక్షలు నిర్మాణ సహాయం అందించడానికి ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా సమర్పించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్లచే స్థానిక ప్రజలు ,ఇతర కార్యకర్తలతో గ్రామ పంచాయతీ/మునిసిపల్ వార్డుస్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం అమలు కోసం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లందరినీ ప్రభుత్వం ఆదేశించింది. గ్రామ పంచాయతీ స్థాయి కమిటీలో చైర్మన్‌గా సర్పంచ్ / జీపి ప్రత్యేక అధికారి, స్వయం సహాయక గ్రూప్ నుండి ఇద్దరు మహిళలు ఉండేలా, గ్రామంలోని ముగ్గురు స్థానిక వ్యక్తులు అభివృద్ధి కార్యక్రమాలపై ఆసక్తి కలిగి ఉండే వ్యక్తులు సభ్యులుగా వారిలో ఒకరు బీసి, ఒకరు ఎస్‌సి/ ఎస్‌టి, కన్వీనర్‌గా పంచాయితీ కార్యదర్శి ఉంటారు.

మున్సిపల్ వార్డు స్థాయి

వార్డ్ కౌన్సిలర్/కార్పోరేటర్ చైర్మన్ గా మిగతాది గ్రామీణం లో మాదిరిగా ఉంటుంది.నియమింప బడిన కమిటీ ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంపై నిరంతరం అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడం. ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంలో లబ్ధిదారులను ఆదుకోవడం. సోషల్ ఆడిట్ కమిటీగా వ్యవహరించాలి. ఏదైనా అర్హత ఉన్న కుటుంబాన్ని తప్పుగా మినహాయించడం లేదా ఏదైనా అనర్హమైన కుటుంబాన్ని తప్పుగా చేర్చడం లేదా ఏదైనా ఇతర గృహ సంబంధిత సమస్యను ఎంపిడిఓకు, మున్సిపల్ కమిషనర్‌కు నివేదించడం. మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ / మున్సిపల్ కమీషనర్ ఇందిరమ్మ కమిటీలలో నామినేట్ చేయవలసిన పేర్లను జిల్లా కలెక్టర్‌కి సమర్పించాలి.జిల్లా కలెక్టర్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రితో సంప్రదించి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఈనెల 12లోపు ఈ ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ల కు ఆదేశాలు అందాయి కానీ దసరా పండుగ తో కొంత ఆలస్యమైంది. ఈ కమిటీ సభ్యుల కోసం మండల మునిసిపల్ స్థాయిలో అవసరమైన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.

రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నక్కలగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కిచెన్ 1970 ఎస్' ఫ్యామిలీ రెస్టారెంట్‌ను వరంగల్ పశ్చిమ నియో జకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి రెస్టారెంట్ ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

దుబాయ్‌లో బైక్ రైడర్ ఉద్యోగాలు

నవతెలంగాణ-సుబేదారి

దుబాయ్‌లో బైక్ రైడర్ ఉద్యోగాలు కలవని హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు. ఉపాధి, శిక్షణ విభాగం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ టామ్ కామ్ దుబాయ్‌లో బైక్ రైడర్ ఉద్యోగాలకు అక్టోబర్ 17 న కరీంనగర్ మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ఓ హెూటల్ లో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. ఎంపిక తర్వాత అక్కడికక్కడే ఆఫర్ లెటర్ అందిస్తారు. **tomcom. resume@gmail.com** లో నమోదు చేసుకోవాలి. ఇతర వివరాలకు 9440051285/ 9440048500 9701040062/ 9440051452 సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.

15న ఎంపికైన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-సుబేదారి

డైరెక్టర్, పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు హనుమకొండ జిల్లాలో డిఎస్సీ 2024 నందు నియామక పత్రాలు పొందిన 169 మంది అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో అక్టోబర్15 న ఉదయం 10.00 గంటలకు హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే కౌన్సెలింగ్ హాజరు కావాలని డిఈఓ వాసంతి కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం అక్టోబర్ 15, 2024

పేద ఎంబీబీఎస్ విద్యార్థికి అల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు(మహాముత్తారం)



ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ(రిజిస్ట్రేషన్ నెంబర్-542) ఆధ్వ ర్యంలో ఇప్పటికే కాళేశ్వరం జోన్‌లో మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాల పం పిణీ, మహనీయుల జయంతోత్సవ కార్యక్రమాలు, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్ర పటాల పంపిణీ తదితర స్వచ్ఛంద సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద కూలి కొండ దుర్గయ్య, బానక్క దంప తుల కుమారుడు తేజ నాగర్ కర్నూల్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. దాతల సాయంతో మొదటి సంవత్సరం పూర్తి చేశాడు. రెండవ సంవత్సరం పూర్తి చేయడానికి పేదరికం అడ్డు రాగా దాతల ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ కేంద్ర కమిటీ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగ మల్ల శంకర్ ఆదేశాల మేరకు కాళేశ్వరం జోనల్ ఏతఉడబ్ల్యూఎస్ నాయకులు, పెద్దపల్లి జిల్లా ఎంతఊ సురేందర్, పీజీహెచ్ఎం లక్ష్మయ్య సోమవారం విద్యార్థి తేజకు రూ.10 వేల చెక్కును అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రాజేశం, బచ్చలి రాజన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లు గోశాలకు దానా బస్తాల వితరణ



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో ని వాసం ఉంటున్న హెచ్ఎండీఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవళ్ల వనజ, గురువయ్య దంపతులు, గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దానా బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-టేకుమట్ల

మండల పరిధి రాఘవరెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 -09 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమ వారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్లిన వారు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు, ఉద్యోగాల్లో, వివిధ స్థితుల్లో జీవిస్తూ తోటి మిత్రులను కలిసినందుకు హర్షంవ్యక్తం చేశారు. నాటి మధుర స్మృతులను నెమరవేసుకుని ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల సదానందం దేవేందర్రావు సర్, ఇంద్రాదేవి మేడమ్, రఘుపతి సర్, రవి పూర్వ విద్యార్థులు సునీల్, అఫ్జల్, సంగి తిరుపతి కొంద్రఅనిల్ ,మాధవరావు ,చిలుక సంధ్య అమూల్య, అనూష, తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల50వేల ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని నియోజకవర్గంలోని మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి సుప్రియ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కాగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2,50,000 ఎల్ఓసీని మంజూరు చేయించారు. సోమవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు.

ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా ఆశయాలు కొనసాగించాలి : సీపీఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా ఆశయాలను కొనసాగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్ట ణంలో భగత్‌సింగ్ కాలనీలోని సీపీఐ పట్టణ కమిటీ కార్యాలయంలో ప్రొఫె సర్ జీఎన్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ... ప్రొఫెసర్ సాయిబాబా మరణం సమాజానికి తీరని లోటు అని అన్నారు. చేయని తప్పుకు పది సంవ త్సరాలు జైలు శిక్ష అనుభవించి నిర్దోషిగా విడుదల అయ్యారని అన్నారు. విడుదల అయిన ఏడు నెలలకు అనారోగ్యంతో మృతి చెందారని చెప్పారు. ఆదివాసులు, దళితులు, విద్యార్థులు, రైతులు, కార్మికుల పక్షాన సాయిబాబా అనేక పోరాటాలు చేశాడని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో జన్మించి తెలం గాణ రాష్ట్రం కోసం ఢిల్లీలో విద్యార్థులతో అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ నాయకులు పీక రవి, బుపేల్లి రామచేందేర్, ఇద భాస్కర్, రమేష్ చారి, రాజు, ఓర్స్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్లలో పోలిస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో పోలిస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీ ఎస్ నాయకులు భూపాలపల్లి జిల్లా, కాటారం డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు .సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాడిచర్ల పారిశ్రామికంగా ముందడుగులు వేస్తున్న క్రమంలో మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడీవో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూని యర్ కళాశాల తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నందున పోలీస్ స్టేషన్ ప్రా రంభించాలని కోరారు. అందుబాటులో పోలీస్ ఉంటే సమస్యల పరిస్కారంతో పాటు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, మండల కోశాధికారి తాండ్ర దినేష్ మాదిగ, ఖమ్మంపల్లి సందీప్ మాదిగ ఇందారపు సమ్మయ్య మాదిగ, అరుణ్ మాదిగ మాదిగ, సిద్ధు, రఘువరన్ మోత దీక్షిత్,అరుణ్, చరణ్, అభి, హేమంత్, విజయ్, శివ, అనిల్ పాల్గొన్నారు.

టీయూఎఫ్ ఫోరమ్ జిల్లా అధికారప్రతినిధిగా రాజయ్యయాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ ఉద్యకారుల ఫోరమ్(టీయూఎఫ్) భూపాలపల్లి జిల్లా అధికారప్రతినిధిగా మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బోయిని రాజయ్య యాదవ్‌ను నియమించినట్టు టీయూఎఫ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో ఫోరమ్ జిల్లా అధికారప్రతినిధిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్‌కు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ కు, రాష్ట్ర కమిటీ నాయకులకు జిల్లా నాయకులకు, నాయకురాళ్లకు ఈ సందర్భంగా రాజయ్య ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యమ కారులందరిని కలుపుకుని ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు, ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ...

'సీఎం కప్' పోటీలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లి జిల్లాకు చేరుకున్న సీఎం కప్ క్రీడా జ్యోతి..
- హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు టార్చ్ ర్యాలీ

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. సోమ వారం క్రీడాకారుల సీఎం కప్ క్రీడా జ్యోతి భూపాలపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు టార్చ్ ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువతకు సీఎం కప్ గురించి అవగా హన కల్పించారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా అవగాహన కల్పించ డమే దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, ఫుట్ బాల్ అంశాలలో ఈనెల 21వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉత్తమ ప్రదర్శన కన బరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లాకు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసు కురావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అద్భుత అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు పరి పూర్ణ ఆరోగ్యంకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా నుండి ప్రపంచ స్థాయిలో రాణించేలా క్రీడాకారులు తయారు కావాలని సూచించారు. 3వతేదీన హైదరా బాద్ ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వపరంగా క్రీడాకారులకు ఒక బస్సును ఏర్పాటు చేసి అన్ని జిల్లాలలో అవగాహన కోసం తిరుగుతూ ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ర్యాలీగా వచ్చినట్టు చెప్పారు. క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి సీఎం కప్ అందజేస్తారని తెలిపారు. తద్వారా ప్రభుత్వపరంగా క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున సీఎం కప్ క్రీడలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీ అనం తరం ములుగు జిల్లాకు క్రీడాకారుల టార్చ్ ర్యాలీ బయలుదేరి వెళ్లింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జైపాల్‌నాయక్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, నోడల్ అధికారి మధు, హకీంపేట స్పోర్ట్స్ అధికారి రతన్‌కుమార్, డీఎస్పీ సంపత్‌రావు, ఉస్మానియా యూనివర్సిటీ స్పోర్ట్స్ పరిపాలన అధికారి ఏఎస్ గోకుల్, ఖమ్మం అథ్లెటిక్ అకాడమీ కోచ్ ఎండీ గౌస్, పీఈటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించండి సారూ...

- ప్రజావాణికి వినతుల వెల్లువ

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కరించండి సారూ అంటూ.. బాధితులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకుం టున్నారు. సోమవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు వినతులు బారీగా వచ్చాయి. మొత్తం 36మంది బాధితులు దరఖాస్తులు చేసుకున్నారు.

'నేను వికలాంగుడిని. మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలి'. అని భూపాలపల్లి మండలం, జంగేడు గ్రామానికి చెందిన పైడిపాల సుధాకర్ దరఖాస్తు చేశారు. స్పందించిన కలెక్టర్ ట్రైసైకిల్ మంజూరు చేయాలని సంక్షేమ అధికారి చిన్నయ్యను ఆదే శించగా అందచేశారు. 'జూకల్లు గ్రామ శివారు సర్వే నెంబర్-55లో ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ నీటి కుంట భూమి 5.20 ఎకరాలు ఉంది. ఆ నీటి కుంట నుండి అక్రమంగా వేసిన పైపు లైన్ ద్వారా నీటిని సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు తగ్గిపోయే అవకాశం ఉంది. ఆ క్వారీ భూమి ఎస్ఆర్ఎస్పి కి చెందింది. మోటార్లు తొలగించి భూమికి సైన్‌బోర్డ్ ఏర్పాటు చేయాలి.' అని జూకల్లు గ్రామం, చిట్యాల మండలానికి చెందిన కంది మాధవరెడ్డి ఫిర్యాదు చేశారు. తగు చర్యలు నిమిత్తం ఇరిగేషన్ ఈఈకి కలెక్టర్ ఎండార్స్మెంట్ చేశారు.'మాచినిపర్తి గ్రామ శివారులో, వెంకటేశ్వర్లు పల్లెలో 315 సర్వే నంబర్లులో భూమి ఉంది. వర్షా కాలంలో ఎగువ నుండి వచ్చే వరద నీరు వెళ్లకుండా చేయడం వల్ల నా 3 ఎకరాల భూమిలో పంట నష్టం జరుగు తోంది. విచారణ చేపట్టి నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేసి మోరీలను పూడ్చాం. సమస్యను పరిశీలిం చాలి.' అని చిట్యాల మండలం, గోపాలపూర్ గ్రా మానికి చెందిన శ్రీరామోజు శ్రీనాథ్ ఫిర్యాదు చేశా రు. దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చ ర్యల నిమిత్తం జిల్లా పంచాయతి అధికారికి ఎండా ర్స్మెంట్ చేశారు. 'అక్షర ఫెలిసిటీస్ అండ్ మేనేజ్మెంట్ కాంట్రాక్టర్ కలెక్టర్ కార్యాలయంలో అవుట్ సో ర్సింగ్ పద్ధతిలో సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగాలు ఉన్నా యని నమ్మించి లక్ష రూపాయలు తీసుకున్నారు. 5 నెలలు పనిచేయించుకుని జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టు రాలేదని ఆఫీస్ నుండి వెల్లగొటారు. తాము చెల్లించిన డబ్బులు, జీతాలు ఇప్పించాలి.' అని భూపాలపల్లి మండలానికి చెందిన ఎం రాజు, ఎం పూర్ణ చందర్ దరఖాస్తు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తగు చర్యలు కోసం జిల్లా విద్యాశా ఖాధికారికి ఎండార్స్మెంట్ చేశారు.

చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రా హుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమ వా రం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వ హించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజా వినతులు స్వీకరించారు. సమస్య పరిష్కారా నికి ప్రజలు అందచేసిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారు లను ఆదేశించారు. ప్రజావాణిలోమొత్తం 36 వివిధ రకాల దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మంగిలాల్ పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలు సాధించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



సీఎంఆర్ లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో సీఎంఆర్, ఖరీఫ్ ధాన్యం కేటాయింపు, మిల్లులు ట్యాగింగ్, మార్కెట్ కమిటీ లైసెన్సులు తదితర అంశాలపై పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకారశాఖ, రైస్ మిల్లర్లతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సీఎంఆర్ లక్ష్యం 77.46 శాతం పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖ రులోగా పూర్తి చేయాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ప్రక్రియపై కార్యా చరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మిల్లర్లు మార్కెట్ కమిటీ లైసెన్స్ పొందాలని అన్నారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా ధాన్యం సేకరణ, బియ్యం సరఫరా సక్రమంగా జరుగుతుందని అన్నారు. సీఎంఆర్‌లో పాల్గొనే ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా రెండు వేర్వేరు రిజిస్టర్లను నిర్వహించాలని అన్నారు. ఏ సమయంలోనైనా పరి శీలనకు అందించాలన్నారు. ట్యాగ్ చేయని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం స్వీకరించొద్దని, కేటాయించిన మేరకు మాత్రమే దాన్యం స్వీకరించాలని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకంలో జాగ్రత్తలు పాటించాలని, టోకెన్ కేటాయించాలని తె లిపారు. ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయడానికి తగినంత స్థలంతో పాటు దిగు మతి చేసేందుకు హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, మార్కెటింగ్ డీఎం కనక శేఖర్, సహకార అధికారి వాలియానాయక్, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు తిరుపతి, రైస్ మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలీసులు సత్వరంగా ప్రజల సమస్యలు పరిష్కరించాలని జయశంకర్ భూ పాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12మంది ఫిర్యాదుదారుల సమస్యలను పరిశీలిచారు. వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత ఎస్ఐ, సీఐలకు ఫోన్ ద్వారా కోరారు. సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలకు తావులేకుండా స్వచ్ఛందంగా పోలిస్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.



యువత నైపుణ్యాలు పెంచుకోవాలి


- పర్వతారోహకులకు ఎమ్మెల్యే జీఎస్సార్ అభినందన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మనాలి లోని 4250 మీటర్ల ఎత్తు కలిగిన మౌంట్ పథల్స్ పర్వతాలను ఎస్ ఫర్ లైఫ్ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో పర్వతాలను అధిరోహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులు విశాల్, లక్కీ, సీతా రాంచారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఆన్‌మ్యాన్డ్ ఉద్యోగుల వేతనాల పెంపు హర్షణీయం

- ఆన్‌మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌గౌడ్



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

టీజీఎన్పీడీసీఎల్ కంపెనీలో ఆన్‌మ్యాన్డ్ కార్మికుల వేతనాలు పెంచడం హర్ష నీయమని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ వేముల కిరణ్‌గౌడ్ హర్షణీయం అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆన్‌మ్యాన్డ్ వర్కర్లకు కొంత మేర జీతాలు పెరగడం సంతోషమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాం ట్రాక్టు ఎంప్లాయీస్‌ను రెగ్యులరైజ్ చేస్తామని కొంతమందిని మాత్రమే ఆర్టి జన్లు గా గుర్తించి ఆన్‌మ్యాన్డ్ వర్కర్లను విస్మరించినట్టు చెప్పారు. ఆన్‌మ్యాన్డ్ వర్కర్లు రెగ్యులర్ ఎంప్లాయిస్‌తో సమానంగా పనిచేస్తున్నప్పటికి ఈపిఎఫ్, ఈఎస్ఐ లేదనే సాకుతో ఆర్టిజన్లుగా గుర్తించలేకపోయారని అన్నారు. రెగ్యులర్ అయ్యేంత వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆన్‌మ్యాన్డ్ కార్మికుల సీల్డ్ వేతనాల పెంపుదలకు కృషి చేసిన ప్రభుత్వానికి, యాజమాన్యానికి ఎన్పిడిసిఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి, ఐఎన్టియుసి 327 యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ టీఆర్వీకేఎస్ అధ్యక్షులు జాన్సన్, 1104 యూనియన్ పెద్దలు సాయిబాబకు కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నిప్రమాదాల నివారణ పట్ల అవగాహన

నవతెలంగాణ-గణపురం

అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సునీత ఫిల్లింగ్ స్టేషన్ లో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అ గ్నిమాపకశాఖ అధికారులు ప్రమాదాల నివారణకు అందుబాటులో ఉంచిన కార్బన్‌డైఆక్సైడ్ సిలిండర్, ఇసుకతో కూడిన బకెట్‌ల ఉపయోగాన్ని వివ రిస్తూ ఉపయోగించు విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో ఆందోళ నకు గురికాకుండా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో లీడింగ్ ఫైర్ మ్యాన్ సత్తయ్య, ఫైర్ సిబ్బంది దుగ్యాల లక్ష్మణ్ రావు, కళ్యాణ్ శ్రావణ్ కుమార్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తిలో బదిలీలు సహజం..

- మాజీ సర్పంచ్ ధర్మారావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

బదిలీలు సహజం... చేసే వృత్తి ధర్మం గొప్పదని మాజీ సర్పంచ్ మోటె ధర్మారావు అన్నారు. మండలంలో వివిధ హోదాల్లో పని చేసే విద్యుత్ శాఖకు చెందిన అధికారులు బదిలీ అయ్యారు. మండల విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పైసా హరీష్ ములుగు మండలానికి, మొగుళ్ళపల్లి టౌన్ లైన్మెన్ రఘు టేకుమట్ల మండల కేంద్రానికి బదిలీ అయ్యారు. మొట్లపల్లి లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గణపురం మండలానికి బదిలీ కాగా.. మొట్లపల్లి లైన్మెన్ శ్రీనివాస్ చిట్యాల 33కేవీఎస్ఎస్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మొట్లపల్లి లైన్మెన్‌గా సత్యం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి టౌన్ లైన్మెన్ రఘును మండల కేంద్రంలోని ప్రముఖులు ఘనంగా సన్మానించారు. అనం తరం మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు మాట్లాడారు. ప్రజలకు సేవ ద్వారానే పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మెన్ సంపెల్లి నరసింగరావు, కొడారి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేటలో సీసీ కెమెరాలు ప్రారభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో సోమవారం మహదే వపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను సీఐ రామ చందర్‌రావు, ఎస్ఐ కె.పవన్ కుమార్ ప్రారంభించారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని వారు అన్నారు. నిందితులు, అను మానితులను గుర్తించడంలో, కేసుల చేదనలో సీసీ కెమెరాలు ఉపయోగప డతాయన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణకు అందరూ సహకరించాలని, అన్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గుడుంబాను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అలాగే ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా , అన్నివేళలా పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు యువకులు సివిల్ డిస్టిక్ పోలీసులు పాల్గొన్నారు.

పర్వతారోహకులకు కలెక్టర్ అభినందన



నవతెలంగాణ-భూపాలపల్లి

పర్వతారోహకులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అభినందించారు. సోమ వారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశం మందిరం లోహిమాచల్ ప్రదేశ్ మ నాలి లోని 14600 ఫీట్స్(4250 మీటర్స్) ఎత్తు కలిగిన మౌంట్ పథల్స్ ప ర్వ తాలను అధిరోహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభినందిం చారు.. జిల్లాకు చెందిన కే విశాల్, ఎం లక్కీ, పి సీతారాం చారి విద్యార్థులు పర్వ తాలను అధిరోహించారు. విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి జైపాల్‌నాయక్, ఖేలో ఇండియా సెంటర్ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది శివసాగర్, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద పోలీసుల తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి మేడిగడ్డ బ్యారేజీ వద్ద సోమవారం రాత్రి మహదేవపూర్ సీఐ రామచందర్‌రావు, మహదేవపూర్ ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వర్యంలో విస్తృత తని ఖీలు చేపట్టారు. వాహన పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని వారికి చలానా విధించారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఫోర్స్, పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కమిటీలకు శ్రీకారం

- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు కసరత్తు ప్రారంభించింది. పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణం కోసం గ్రామాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కమిటీలలో ఉన్న సభ్యులు తమ ప్రతిపాదనలు ఆయా జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నారు పంచాయితీల్లో గ్రామ సర్పంచ్ లేనందు వల్ల ప్రత్యేక అధికారి చైర్మన్‌గా ఈ కమిటీకి ఉండనున్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇరువురు మహిళలతో పాటు గ్రామాభివృద్ధిలో శ్రద్ధ చూపించే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులకు (ఇందులో కనీసం ఎస్టీ, ఎస్టీ, బీసీలకు) ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సి ఉంటుంది. పంచాయితీ కార్యదర్శి పదవీ రీత్యా (ఎక్స్‌అఫీసియో) సభ్యులుగా వ్యవహరిస్తారు. ఆయా కమిటీల ప్రతినిధులు గ్రామాల్లో అర్హులైన వారిని ఎంపిక చేసి ఆ ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు అందజేస్తారు. అంతేగాకుండా ఆయా లబ్ధిదారులలో ఇందిరమ్మ ఇళ్ల ఆవశ్యకతను వివరించి వారికి ఇంటినిర్మాణంలో సహకరం అందిస్తారు. ఇంటి నిర్మాణంలో కూడా నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ కొనుగోలులో కూడా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. సోషల్ ఆడిట్ కూడా ఈ కమిటీ విధి నిర్వాల్లో భాగంగా ఉంటుంది. ఎంపీడీవోలు గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో, కమిటీ విధి నిర్వహణలో కీలకమైన బాధ్యత కలిగి ఉంటారు. ఇటు గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులకు కలెక్టర్‌కు వారధిగా వ్యవహరిస్తారు.

మున్సిపాలిటీలో...

మున్సిపాలిటీలో ఆ వార్డుకు సంబంధించిన కౌన్సిలర్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇక్కడ కూడా ఇద్దరు స్వయంసహాయ సంఘాలకు చెందిన మహిళలతో పాటు మరో ముగ్గురువార్డు అభివృద్ధిలో శ్రద్ధ సహకారం అందించే వ్యక్తులు సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలి. వార్డుఅధికారి పదవిరీత్యా కమిటీలో కన్వీనర్‌గా ఉంటారు. 2014లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గహ నిర్మాణ శాఖ ఉనికిని కోల్పోయింది. అంతకుముందు దశాబ్దకాలం పాటు ఇందిరమ్మ ఇళ్ల పేరిట గ్రామాల్లో నిర్మాణాలు కొనసాగేవి. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మాణం జరిగిన ఇందిరమ్మ ఇళ్లలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గృహనిర్మాణ శాఖను దాదాపు నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. తిరిగి గత ఏడాది డిసెంబర్ లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాల్లో బడుగు బలహీనవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఆశలు చిగురించాయి.

ఇటీవల కాలంలో ఆదిశలో ప్రభుత్వం చురుకుగా ముందుకు కదులుతోంది. ఇందిరమ్మ గృహాల్లో లబ్దిదారులుగా ఎంపికైన వారికి ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలను అందజేస్తారు. కమిటీలో సభ్యులుగా ఉన్నవారు ఈ విషయమై కూడా గ్రామాల్లో ప్రచారం, అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రక్రియ ఇక నిరంతరంగా కొనసాగనుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

చీటకోడూరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

- ఎంపీకి కిరణ్‌కుమార్‌రెడ్డికి గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-జనగామ/జనగామ కలెక్టరేట్

జనగామ నుంచి చిటకోడూరు వెళ్లే దారిలో చిటకోడూరు వాగుపైన బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ బ్రిడ్జిసాధనసమితి ఆధ్వర్యంలో సోమవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జనగామ పట్టణానికి ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీని ఆయా గ్రామాల ప్రజలు బ్రిడ్జిసాధన సమితి ఆధ్వర్యంలో కలిసి మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జి సాధన సమితి సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ చిటకోడూరు వాగు మీద ఉన్న కల్వర్టు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఒక్క పక్క కూలిపోయిందని తెలిపారు. దీని వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, 10గ్రామాల ప్రజలకు ఇదే ఏకైక దారి అని వాపోయారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్, సభ్యులు దూడల సిద్దయ్యగౌడ్, మెరుగు బాలరాజుగౌడ్, సలేంద్రి శ్రీనివాస్, చిక్కుడు వెంకటేష్, చామకూర చిరంజీవి, వై కష్ణం రాజు, వై పరశురామ్, కర్ల శ్రీకాంత్ రెడ్డి, రాజుయాదవ్, చెరుకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన శివరాజ్ యాదవ్‌ను కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్ శాలువాతో సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జనగాం ఇన్చార్జి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో కొన్ని మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ఎర్రజెండా ప్రజా పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్.రాజారెడ్డి పిలుపునిచ్చారు. రఘునాథ్‌పల్లి మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన దానియేలు, దావీద్, మల్లేష్, వెంకన్న యాదగిరి సోమవారం ఆపార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకరటిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే.సత్యపాల్‌రెడ్డిలతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారంవారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్‌సింగ్, డిఈఓ పాణిని, డిపిఓ దేవ్‌రాజ్, డిడబ్లుఓ శిరీష, డిసిఎస్‌ఓషా ఫైజుల్ హుస్సేనీ, డిఎండిసిఎస్‌ఓ రాంపతి, డిఏఓ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందు అన్నారు. సోమవారం మండలంలోని తమ్మడపల్లిలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుదళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాల్‌కు ఏ గ్రేడ్ ధాన్యం రూ.2320, బీ గ్రేడ్ ధాన్యం రూ.2300, సన్న ధాన్యంకు రూ.2800 రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యంకొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో బాలస్వామి, మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, డైరెక్టర్లు సిద్ధులు, ప్రభాకర్, దాసారం శ్రీనివాస్ రెడ్డి, బైరగోని దామోదర్, రాజయ్య, బెజాడి నాగరాజు, ఉపేందర్ రెడ్డి, సిద్ధారెడ్డి శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణ సక్రమంగా చేపట్టాలి





- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డైరెక్టర్ వీపీ.గౌతమ్

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో చెత్త నిర్వహణ సక్రమంగా చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ వీపీ.గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీడీఎంఏ గౌతమ్, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తోకలిసి పట్టణంలోని డంపింగ్‌యార్డ్, డీఆర్‌సీ సెంటర్, రంగప్ప చెరువు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ డంపింగ్‌యార్డ్‌ను ముందుగా పరిశీలించి చెత్త నిర్వహణ సరిగా ఉండాలని, సేకరించిన చెత్త ని ఎప్పటికప్పుడు బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేసిదాని ని తరలించాలన్నారు. పేరుకుపోయిన పొడి చెత్తను త్వరగా తరలించాలన్నారు. వర్మీ కంపోస్టు షెడ్ లోనే ఎరువును తయారు చేయాలన్నారు. రంగప్పచెరువు ని సందర్శించి చెరువు అభివృద్ధికై చేపట్టాలిసిన పనుల కు సంబందించి ప్రతిపాదనలను రూపొందించి పంపించాలన్నారు. అనంతరం చాకలిఐలమ్మనగర్, మూడవ విడత ఇందిరమ్మ డబుల్‌బెడ్ రూమ్‌కాలనీలో నిర్మిస్తున్న రెండుపడకల గదులను పరిశీలించి నిధులకు కొరత లేదని ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఫ్లోర్ లీడర్ కళ్యాణి, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం : ఎమ్మెల్యే కడియం శ్రీహరి





నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సోమవారం నిర్వహించిన నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నూకల ఐలయ్య, డైరెక్టర్లుగా భూక్య సురేష్, మాదిరెడ్డి యశ్వంత్, నీల వెంకటేశ్వర్లు, బొస్కుల కిరణ్, మారపాక వసంత్, మహ్మద్ అయూషాబేగం, ఇల్లందుల బాబు, పేరాల సుధాకర్, మాచర్ల కుమారస్వామి, గోలిశ్రీనివాస్, వెల్మజాల రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ పదవులు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాలు మొదటి నుండి కాంగ్రెస్ జెండానుమోసిన వారికే న్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికీ రానున్నరోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని, పాత, కొత్త అనే తేడాలేకుండా సమన్యాయం జరిగేలా మరో రెండురోజుల్లో వేసుకోబోయే ఇందిరమ్మ కమిటీలు ఉండబోతున్నాయన్నారు.

నియోజకవర్గం గడిచిన 15ఏళ్లలో అభివద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పార్టీ మారనన్నారు. నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానన్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీలు తనను పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. ఏఐసీసీ, పీసీసీ ఆహ్వానం మేరకు పార్టీలో చేరానన్నారు. పైరవీలు, లాబీలు చేసేవారికి నా దగ్గర అవకాశాలు రావని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాల అభ్యున్నతికి కష్టించి పనిచేసే వారికి అవకాశం ఉంటుందన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఎజెండాతో ముందుకు వెళుతున్నానని, ప్రతీ గ్రామంలో కడియం శ్రీహరి మార్క్ కనిపిస్తుందన్నారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలోనే వస్తాయని, టెండర్లు పిలిచి అగ్రిమెంట్లపూర్తితో పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రూపు రాజకీయాలకు చోటులేకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీఒక్కరి సహకారం కావాలన్నారు. రైతులు, వ్యాపారులు మార్కెట్ లోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులను వ్యాపారులను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేశారని, మిల్లర్ల వద్ద కమీషన్లు వసూలుచేశారని ఆరోపించారు. రైతుల రుణమాఫీతో నిజమైన ప్రజా పాలన చూయించిన ఘనత కాంగ్రెస్‌ప్రభుత్వానిదేనన్నారు. ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన సేవలు అందించడమే ధ్యేయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి బి.నరేంద్ర, కార్యదర్శి జన్ను భాస్కర్, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదే వెంకన్న, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, బూర్ల శంకర్, నీరటి ప్రభాకర్, పోశాల క్రిష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను వీధికుక్కలు, కోతుల బారినుండి రక్షించాలి





- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలో వీధి కుక్కలు కోతుల దాడి నుంచి ప్రజలను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గుంపులు గుంపులుగా సంచరిస్తూ పసిపిల్లలు,మహిళలు,వృద్ధులపై దాడి చేసికరుస్తున్న కోతులను, కుక్కలను నివారించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నానిర్వహించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పట్టణకమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధికారులు పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు గుంపులుగా పట్టణంలో సంచరిస్తూ ఇళ్లల్లోకి చొరబడి తిను బండారాలను, బియ్యం, నిత్యావసర వస్తువులను ఎత్తుకుపోతున్నాయన్నారు. అడ్డగించిన వారిపై దాడి చేస్తున్నాయని, అలాగే వీధులలో వ్యాపారం చేసుకునే కూరగాయలు పండ్ల బండ్లపై కూడా దాడికి ఎగబడి భయభ్రాంతులను చేస్తున్నాయి అన్నారు. వీటి బారినుండి తప్పించుకోబోయి అనేకమంది ప్రజలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. అలాగే మరో పక్కవీధి కుక్కల దాడుల వల్ల కూడా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనే చెప్పారు. వీధికుక్కలు కలిసి చేస్తున్నదాడిలో బాధితుల పరిస్థితి విషమంగా ఉందన్నారు. వాహనాలపై పోతున్న ప్రజల పైన వెంబడిస్తున్న సందర్భాలు అనేకం జరిగాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఈ విషయం మున్సిపల్ అధికారులకు అనేక సార్లు విన్నవించిన పట్టించుకోవటం లేదని వివరించారు. తక్షణం జిల్లా కలెక్టర్ కోతుల, కుక్కల నివారణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లే కుంటే దశలవారీగా ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్, ఎండి. అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, సీపీఐ(ఎం) నాయకులు చిదురల ఉపేందర్, బూడిది ప్రశాంత్, ఎండి. మునీర్, దేవదానం, జి.లక్ష్మీనరసింహారెడ్డి, పాల్వాయి పద్మ, ఎర్ర రజిత, పి.కనక చారి, కళ్లెపుకుమార్,పద్మ,భవాని, రజిత, సుధాకర్, కళ్యాణిలు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని ఎస్టీసెల్ విభాగం ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



తొర్రూరులో వేదిక ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎస్టీసెల్ మండల అధ్యక్షు డు లావుడియా భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గల శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ వేదిక ప్రమాదంలో ఝాన్సీరెడ్డిగా యపడటం బాధాకరమన్నారు. ఝాన్సీ రెడ్డి కోలుకొని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావుడియా మల్లునాయక్, నాయకు లు గుగులోతు లచ్చిరాంనాయక్, బానోతు రవీందర్‌నాయక్, లావుడియా శీనునా యక్, బానోతు సురేష్ నాయక్, లావుడియా అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజల అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 17దరఖాస్తులను స్వీకరించారు. జనగామ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన అల్ల అనితతాను ఒంటరిగా జీవిస్తున్నానని, అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌కి చెందిన నర్సోజీ తనదరఖాస్తుఅందిస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనకు తెల్లకార్డు మంజూరుచేయాలని, పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. 9వ వార్డు గిర్నిగడ్డకు చెందిన నిరుపేదలు ఆర్.కోటేశ్వర్, ఆర్.భాస్కర్‌లు కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్నామని సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు. పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో నివసిస్తున్న దివ్యాంగుడు పత్తిపాక దినేష్ తనకు 45 శాతం వికలాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని జీవనోపాధికి పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు ఇచ్చారు. అలాగే సాయినగర్‌కి చెందిన ఒంటరి మహిళ బండిలక్ష్మి తాను దరఖాస్తు అందిస్తూ తనకు భర్త లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నానని పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని చర్యలు తీసుకోవాలంటూ పలువురు దరఖాస్తులు అందించారు. ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు జారీ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ గ్రీవెన్స్‌డేలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, డిఆర్డిఓ వసంత, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ రోజుల్లో సెలవులు ప్రకటించాలి

- అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణంలో ఈనెల 16, 17 తేదీల్లో జరిగే శ్రీ విజయ దుర్గామాత పండుగ పర్వదిన సందర్భంగా విద్యాసంస్థలకు స్థానిక సెలవులు ప్రకటించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్కు సోమవారం ప్రజావాణిలో పలువురు విద్యార్థి జేఏసీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి జేఏసీ చైర్మన్ పిట్టల సురేష్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు అభిగౌడ్, టీవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, దండు ఉపేందర్, ధీర తదితరులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గొలుసుల రాములు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాన్ని గ్రామానికి చెందిన నవయువత యూత్‌సభ్యులు సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మిండ్లపురం కర్ణాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డి విజయ్, సభ్యులు బొమ్మెనసంపత్, ఉదయ్, ప్రవీణ్, చరణ్, హరీష్‌లు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని సింగరాజుపలికి చెందిన పాలడుగుల నవనీత డయల్ 100కు ఆదివారం రాత్రి ఫోన్ చేయగా విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఎండి.మసూద్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేడ నాగేష్ అనే వ్యక్తి కానిస్టేబుల్ మాసుద్‌తో అసభ్యకరంగా ప్రవర్తించాడు. మసూద్ ఫిర్యాదు మేరకు ఎస్సై సృజన్‌కుమార్ కేసు నమోదు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడుతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేజీకేఎస్ పోరాటాల ఫలితంగానే హక్కుల సాధన

నవతెలంగాణ-జనగామ



కల్లుగీత కార్మిక సంఘం పోరాటాల ఫలితంగానే హక్కులను సాధించు కోగలిగామని ఆసంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య అన్నారు. టీకేజీకేఎస్ 67ఏళ్ల ప్రయాణంలో సాధించిన విజయాలను తెలంగాణ రాష్ట్రంలోని ఈ పదేళ్లలో సంఘం చేసిన కార్యక్రమాలను యాదిచేరుకొని భవిష్యత్తు తరాలకు బాటలు వేసేందుకు ఈనెల 18న హైదరాబాద్ సుందర య్య విజ్ఞాన కేంద్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని కామర్స్ ఫంక్షన్ హాల్ లో కనకటి రాజయ్య అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట మల్లయ్య మాట్లాడుతూ కేజీకేఎస్ ఆధ్వర్యంలో ఆనాటి నుండి నేటి వరకు చెట్టుపై హక్కు, నౌకరు నామరద్దు, ఎక్స్ గ్రేషియా, పెన్షన్ తదితర హక్కులు పోరాడి సాధించుకున్నామని తెలిపారు. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన బొమ్మగాని ధర్మాభిక్షం, ఎస్ ఆర్ దాట్ల దేశిని, చిన్న మల్లయ్య తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, పెరుమాళ్ళ జగనాదం, బోలగాని పుల్లయ్య లాంటి ఎందరో అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మిక సంఘం మొక్కవోని దీక్షతో పని చేస్తున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, కమ్మగాని నాగన్న, జిల్లాకమిటీ సభ్యులు జొన్న గొని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, పరిధిల భాస్కర్, బుర్ర అంజనేయులు, మార్క ఉపేందర్, కుర్రంల పరుశరాములు, ఉప్పునుంతల అయోధ్య, బండపల్లి శంకరయ్య, బండి కొండయ్య, నాయిని యాదగిరి, తాళ్లపెల్లి అంజయ్య, బైరగోని వెంకటయ్య, బుర్ర లక్ష్మీనారాయణ, బాల్నే రాజయ్య, మొలుగూరి సంతోష్, గంగాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిగా ఎంపికైన బొడ్డు రవికుమార్‌కు సత్కారం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాలలో తెలుగు పండిట్‌గా ఎంపికైన మండలంలోని నైనాల గ్రామానికి చెందిన బొడ్డు రవికుమార్‌ను జాతీయ మాల మహానాడు గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్ ఆధ్వర్యంలో మాల కాలనీలో శాలువాతో సోమవారం ఘనంగా సత్కరించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ తన జీవితాశయం టీచర్ కావాలనే స్వప్నం నెరవేరిందని ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. మా తండ్రిగారైన రిటైర్డ్ హెడ్మాస్టర్ బొడ్డు వెంకటయ్యను ఆదర్శంగా తీసుకొని చదువుకున్నానని తెలిపారు. తన జీవితంలో సహకరించిన ప్రతి ఒక్కరిని మర్చిపోనన్నారు. ఈకార్యక్రమంలో జేఎంఎం నాయకులు మయ్య వీరయ్య, బొడ్డు నాగయ్య, మయ్య సాయిలు, సిలువేరు శ్రీనివాస్, బొడ్డు సహదేవుడు, పూర్ణచందర్ సురేష్, నవనీత్, మయ్య నాగరాజు, ప్రశాంత్, రాజ్ కుమార్, పీర్నాక ఉమా, మమత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పెండింగ్‌లో ఉన్న ప్రైవేట్ జూనియర్, డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రవేట్ కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో నలంద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో ముఖ్య అతిథులుగా నలంద విద్యా సంస్థల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, వికాస్ కాలేజీ ప్రిన్సిపల్ వీరన్న, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్‌షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవేట్ కళాశాలల యజమాన్యం చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రవణ్, మేక వెంకటేష్, పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి మహేష్, పీవైఎల్ నాయకులు పైండ్ల యాకన్న, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజేష్, కళాశాల లెక్చరర్‌లు పాల్గొన్నారు.

ఏజెన్సీ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కరువు

చర్యలు తీసుకొని రోగులకు వైద్యసేవలందించాలి

తహసీల్దార్ కార్యాలయంలో ఎంసీపీఐ(యూ) వినతి పత్రం



నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ మండలమైన గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యం అందడం లేదని 30 పడకల ఆస్పత్రిలో ఏడుగురు వైద్యులు ఉన్నా వంతుల వారిగా విధులకు వస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యూ) పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ పేరుకే 30 పడకల ఆస్పత్రి కాని సరైన వైద్యం అందడం లేదని, ఏజెన్సీ గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందకపోవడం విడ్డూరమన్నారు. వాతావరణంలో మార్పులు సంభవించడం ద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు అరికట్టడంలో, వైద్య సేవలు అందించడంలో వైద్యులు విఫలమయ్యారన్నారు మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, డెంగీ తదితర విష జ్వరాలు సంభవించి ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే సరియైన వైద్యం ఉండకపోవడంతో ప్రైవేటు ఆస్పత్రులు నర్సంపేట, మహబూబాబాద్, హనుమకొండ తదితర పట్టణాలకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బెడ్స్ సరిపడా లేక ఒకే బెడ్ పై ఇద్దరు ముగ్గురు పేషెంట్ల చొప్పున వైద్యసేవలందుతున్నాయన్నారు. ప్రజా వైద్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తనిఖీలో భాగంగా తెలియజేసినప్పటికీ వైద్యులు అందుబాటులో ఉండకపోవడం, వైద్యులు కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పలు అంశాలపై తహసిల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ రమాదేవి కి ఎంసీపీఐ(యూ)పార్టీ మండల కమిటీ పక్షాన వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, జిల్లా మండల నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య బండారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సాయికుమార్

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలోని ఓమారు మూల గ్రామం రామచంద్రపురం. దళిత పేద కుటుంబానికి చెందిన మరిపెల్లి యఎల్లయ్య,-లచ్చవ్వముల కుమారుడు మరిపెల్లి సాయి కుమార్ తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు డీఎస్సీలో 6వర్యాంక్ ద్వారా స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ పీడీ, గురుకుల బీసీ సంక్షేమ పీఈటీ ఉద్యోగం సాధించారు. తెలంగాణ విద్యాశాఖ ఇచ్చిన నియామక పత్రాన్ని కన్నతల్లిదండ్రుల చేతుల మీదుగా అందుకున్నందుకు ఎంతో గౌరవంగా ఉందని సాయి కుమార్ ఈ సందర్భంగా పత్రికా విలేకరు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. మా ఊరికి సరైన రోడ్లు చదువుకోవడానికి కరెంటు లేక కన్నతల్లిదండ్రుల కష్టంతో చదువుకున్నామన్నారు. మా తల్లిదండ్రులు ఒక పూట తింటు మరో పూట పస్తులు ఉంటూ, కడుపు చేత పట్టుకొని నన్ను చదివించారన్నారు. మాలాగా కష్టాలు పడకుండా సమాజంలో ఒక మంచి గుర్తింపు రావాలని, పేదరికం వెక్కిరించిన నన్ను వారు సంపాదించే దాంట్లోనే కుటుంబాన్ని గడుపుతూ తల్లిదండ్రులు నన్ను కష్టపడి చదివించారన్నారు. మా కుటుంబ ఆర్థికంగా లేకున్నా నా ప్రతిభపై ఆధారపడి నన్ను చదివించారని ఒకపక్క చెట్లు కోసే మిషిన్ తో పని చేసుకుంటూ ఎంతో కొంత డబ్బులు కూడా పెట్టుకొని డీఎస్సీలో పరీక్ష రాసి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎలాగైనా సాధించాలని ధృడసంకల్పంతో పట్టుదలతో చదువుకున్నానన్నారు.

శీతల పానీయాలు పంపిణీ

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని ముల్కనూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌హెచ్ఈపీఎఆర్ డీ(ఎన్‌జీవో) జిల్లా ఫ్లడ్ రిలీఫ్ సెంటర్ సీఈవో రొయ్యూరు సురేష్ సహకారంతో సుమారు రూ.3 లక్షల విలువ చేసే పోషకాలతో కూడిన శీతల పానీయాలను సోమవారం మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్‌లాల్ చేతుల మీదుగా ప్రతి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన జనార్ధన్, సయ్యద్ హకీం, కొమ్మన బోయిన సతీష్, గొట్టిపర్తి మాదార్, పోతుల వెంకన్న, కొత్త పల్లి సందీప్ కుమార్, ఎద్దు రవి, కొంగ రాము, మంకిడి రామారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఏదైనా శాఖ పరమైన సమస్యలు ఉంటే వారికి కావలసిన సమాచారం గైడ్ చేయాలని సూచించారు. ఈసోమవారం రెవెన్యూ శాఖకు సంబంధించి 22, పంచాయతీరాజ్-03,ఎస్టీ వెల్ఫేర్-03, మున్సిపల్-02, సివిల్ సప్లై-02, వైద్య ఆరోగ్యశాఖ-02, బ్యాంకింగ్-02, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (46) దరఖాస్తులు వచ్చాయని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఎన్పీడీ సీఎల్ ఎస్ఈ నరేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధు సూదన్‌రాజు, జడ్పీసీఈవో నర్మద, బీసీ వెల్ఫేర్ అధి కారి నర్సింహస్వామి, ఏడీ ల్యాండ్ సర్వే నరసి ంహమూర్తి, డీహెచ్ఓ మరియన్న, డిఎఓ విజయనిర్మల, ఎల్డిఎంఎస్ మూర్తి, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, డిఎంసిఎస్ క్రిష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు-మన బడి, అంగన్‌వాడీ కేంద్రాల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు, (438) అమ్మ ఆదర్శ పాఠశాలల, తాగు నీరు, సరఫరా, టాయిలెట్స్ , విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్ , బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు - మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందన్నారు. ఈసమావేశంలో ఇన్‌ఛార్జ్ డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్అండ్‌బీ, భీమ్లానాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసీ, నరేందర్, సీపీవో సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్ లో ఉన్న డీఏలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం టీఎస్ సీపీఎస్ఈయూ అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లా ఖజానా అధికారి సత్యనారాయణకి వినతి పత్రం అందజేశారు. డీఏ ఏరియల్స్, మెడికల్, సరెండర్ బిల్లులు, ఇతర బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ 2022 జూలై నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, సప్లమెంటరీ జీతాల బిల్లులు చెల్లించాలన్నారు. 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల గ్రాట్యుటీ పెన్షన్ కం మ్యుటేషన్, సంపాదిత సెలవులను నగదుగా మార్చుకునే బిల్లులు కూడా ఈ-కుబే రులోనే పెండింగ్‌లో ఉన్నాయని, సత్వరమే చెల్లించేలా ట్రెజరీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బదిలీలు, పదోన్నతులు, నియామకాలు విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, మహబూబాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షులు పూసపాటి నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు మైస రోహిత్, జిల్లా ఉపాధ్యక్షులు ఐటీ సెల్ కన్వీనర్ వీఎండీ రఫీక్, మండల బాధ్యులు గంధసిరి మురళీ, లింగమూర్తి, పాండు సరిరాం పాల్గొన్నారు.

స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని వినతి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ నాయకులు సమ్మెట రాజమౌళి, గౌని వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపూసపెల్లి గ్రామంలో స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించారని స్మశానవాటిక నిర్మాణాన్ని మరిచిపోయారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ఈదుల పూసపల్లి శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ ఈదులపూసపెల్లి మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ వెన్నంలక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వార్డ్ కౌన్సిలర్ వెన్నెం లక్ష్మారెడ్డి స్పందిస్తూ తాత్కాలికమైన పనులను మట్టి పోయించడం గాని స్థలాన్ని శుభ్రపరచడం గాని ఈ రెండు రోజులలో పని చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా సమ్మెట రాజమౌళి, గౌని వెంకన్నలు మాట్లాడుతూ ఈదుల పూసపల్లి పెద్ద గ్రామము పెద్ద వార్డు అయినా స్మశాన వాటిక లేకపోవడం రెవెన్యూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. చనిపోయిన వారిని దహనం చేయాలంటే ఈదులపూసపెల్లి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ఎమ్మెల్యే ఎంపీ, రెవెన్యూ మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఈ ముఖ్యమైన సమస్యను పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. ఈలోపు తాత్కా లికంగా స్మశాన వాటిక స్థలంలో చెట్లు గడ్డిని తొల గించి శుభ్రపరచాలని కోరారు. అదేవిధంగా స్మశాన వాటిక స్థలం దగ్గర రోడ్డు ఎత్తు ఉండడం వలన శవాన్ని తీసుకొని కిందికి దిగాలంటే శవం పడి పోతుందా అనే విధంగా భయంకరంగా ఇబ్బందిగా ఉందన్నారు. వెంటనే ఆ స్థలంలో రోడ్డు ఎత్తు మట్టిని పోయాలని కోరారు అదేవిధంగా రాళ్లవాగులో



మహబూబాబాద్ పట్టణం నుండి వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి పోస్తున్నారని వెంటనే అక్కడ పోయకుండా అరికట్టాలన్నారు.లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో శాఖ కార్యదర్శి దుగ్గి లక్ష్మీనారాయణ, బోయిని లక్ష్మణ్, తమ్మల్ల విజయ్, పుట్ట సర్వేశ్వర్, పల్ల ప్రభాకర్ రెడ్డి, బోయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ

నవతెలంగాణ-తొర్రూరు



ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా చేస్తూ కేంద్ర ప్రభుత్వంచే 9 సంవత్సరాలు జైలులో అక్రమంగా నిర్బంధించిన ప్రొఫెసర్ సాయిబాబా అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని వక్తలు అభిప్రాయపడ్డారు. తొర్రూర్ ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద సాయిబాబా చిత్రపటానికి సోమవారం నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి కొత్తపల్లి రవి అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఉపేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, అనిశెట్టి మురళీకృష్ణలు మాట్లాడుతూ అట్టడుగు దళిత వర్గంలో జన్మించి తొంభై శాతం అంగవైకల్యం ఉన్న అనేక అవరోధాలను అధిగమించి కేంద్ర ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం గుండె నిబ్బరంతో ఎదుర్కొన్నాడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ నిర్బంధం, అక్రమ కేసుల తప్పు అని నిలదించి పీడిత ప్రజల పక్షాన ధృఢంగా నిలబడ్డ సాయిబాబా మరణం తీవ్ర ఆవేదనను కలిగించిందన్నారు. అనంతరం గూడెల్లి ఎల్లయ్య కొండం జనార్ధన్, సబియా భాను, వెంకటాచారి బాటుక బుచ్చిరాములు మాట్లాడుతూ ఫాసిస్టు రాజ్య ఏర్పాటులో భాగంగా 9 సంవత్సరాలు జైలులో అకారణంగా నిర్బంధించి వైద్య అందక ఆరోగ్యం క్షీణించి చనిపోయాడని వారు ఆరోపించారు. ఈకార్యక్రమంలో రావిశెట్టి వెంకన్న, కొలుపుల శ్రీను, జి.రమేష్ ఎల్లారెడ్డి, పెల్లి రవీందర్, బాలాజీ, చంటి, లక్ష్మణ్, బాలు, నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను నిస్పక్షపాతంగా దర్యాప్తు జరపాలి

ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్

డోర్నకల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మరిపెడ



100 డయల్ కాల్ పై వెంటనే స్పందించాలని, ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ రామ్‌నాథ్‌కేకన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారురు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు, పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్(రెసిప్షనిస్ట్)రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్‌ను పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాప్స్ రైటర్ రూమ్‌లో విధులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు.. చివరగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డీఎస్పీ తిరుపతి రావు, డీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ,సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్సై వంశీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతికి ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ నివాళి

కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ట్రెజరి స్ట్రాంగ్ రూం వద్ద విధులు నిర్వహిస్తున్న మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డ్ ఎన్జీవోస్‌కాలనీకి చెందిన గుండెబోయిన శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ గన్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాలా బాధాకరమని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం శ్రీనివాస్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరామ్ నాయక్. మార్నేని రఘు . గుగులోతు వనజ కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మామిడాల సత్యనారాయణ తదితరులు నివాలళులర్పించారు.

లారీ ఢీకొని.. యువకుడు మృతి

నవతెలంగాణ-తొర్రూరు



లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం తొర్రూర్ పట్టణంలో చోటు చేసుకుంది. తొర్రూరు ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం హైదరాబాద్ జీడిమెట్ల ప్రాంతానికి చెందిన కోన వరుణ్ (22) ఫోటోగ్రాఫర్ అనే యువకుడు తన స్నేహితుడైన సాయి సూర్య వర్ధన్ కలిసి ద్విచక్రవాహనంపై మహబూబాబాద్‌కు వెళుతుండగా తొర్రూర్ పట్టణంలో హైస్కూల్ వద్దకు రాగానే వారి యొక్క ద్విచక్రవాహాన్ని ముందు వెళ్తున్న బోర్వెల్ వాహనం ఒక్కసారిగా పక్కకు తిప్పగా ద్విచక్రవాహనానికి తగలడంతో ద్విచక్రవాహనం నడుపుతున్న వరుణ్ కింద పడగా అతని మీద నుండి టైర్ వెళ్లడంతో కడుపు పగిలి పేగులు బయటకు వచ్చి తీవ్ర రక్త స్రావంతో అక్కడిక్కడే మృతి చెందాడని, మరో వ్యక్తికి స్వల్పంగా గాయాలైనాయని తెలిపారు. మృతుడు బాబాయ్ కోన రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు బోర్వెల్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నా మని, శవాన్ని శవ పరీక్షకై వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఎస్సై ఉపేందర్ తెలిపారు.

సబ్ స్టేషన్ లైన్‌మెన్‌గా పాషా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ -మరిపెడ



మరిపెడ సబ్ స్టేషన్ లైన్ మెన్‌గా పాషా బాధ్యతలు స్వీకరించారు. తొర్రుర్ సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీపై మరిపెడ సబ్‌స్టేషన్‌కు వచ్చారు. సోమవారం ఏఈ పావనికి జైనింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు. ఆయన వెంట ఐఎన్‌టీయూసీ డివిజన్ కార్యదర్శి వీరసోములు, స్వామి, రెడ్డి, రాష్ట్ర నాయకులు సికిందర్, సైదులు, మరిపెడ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

గిరిజన రాష్ట్ర సమ్మేళనం జయప్రదం చేయాలి

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు ప్రథమ వర్ధంతికి వేలాదిమంది హాజరుకావాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ పిలుపునిచ్చారు. సోమ వారం మహబూబాబాద్‌లో అంబే ద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్ననాయక్, సంఘం గౌరవ అధ్యక్షులు బానోతె సీతారాం నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ కిషన్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కేలత్ సాయికుమార్, జిల్లా నాయకురాలు పార్వతీ, కిసాన్ సార్, మోహన్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్. తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విగ్రహావిష్కరణ సభలో మాజీ సర్పంచ్ సీహెచ్.ప్రభాకర్

నవతెలంగాణ-మరిపెడ



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని ఊల్లె పల్లి గ్రామంలో గ్రామ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. మహనీయుని త్యాగాల ఫలితంగా భారత రాజ్యాంగం నిలబడి ఉందని ప్రభాకర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధుకర్, గ్రామస్తులు చలమల్ల శ్రీనివాస్ రెడ్డి, గుండ వీరన్న, పాంగోటి దివాకర్, మోర వెంకన్న, రాస కుడిశెట్టి రాజబాబు, మల్ల సత్యనారాయణ, పాల్వాయి సతీష్, కాంచనపెల్లి నవీన్, ప్రవీణ్, నవ్విలే వెంకన్న సంద్ర భిక్షం, వెంకట మల్లు, తిరుమల రావు, పాల్వాయి రామ్, తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

రూ.30 వేల ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-మరిపెడ



ఇటీవల అనారోగ్యంతో మరణించిన శైలజని ఎల్లంపేటలో వారి తోటి చదువుకున్నటువంటి 2011- 2012 పదవ తరగతి బ్యాచ్ సోమవారం వారి కుటుం బానికి అండగా ఉంటున్నామని భరోసాను కల్పిస్తూ తనకి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. ఆ పిల్లలకు రూ.30వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. అదేవిధంగా ఆ పిల్లలకు బట్టలకు రూ.1500 రూపాయలు ఇచ్చారు. ఆపిల్లలకు ఎల్లవేళలా మా యొక్క బ్యాచ్ తరపున సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చి ఇచ్చారు.

మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని ఉగ్గంపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త డీఎస్ మేఘ్యా తండ్రి చంద్రునాయక్ మృతి చెందగా సోమవారం డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ విషయం తెలుసుకొని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మరబోయినా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శి సుదగని నాగేష్, మండల ఉపాధ్యక్షులు వెంకటీయ్య, గ్రామ అధ్యక్షులు గాండ్ల భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షులు యకన్న, మాజీ సర్పంచ్ మంజుల-రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడలో వెలిసిన శ్రీసీతారాములవారు

నవతెలంగాణ-కొత్తగూడ

గతంలో కాకతీయుల ఆనవాళ్లు ఆ ప్రాంతంలో జమ్మి చెట్టు ఉండేది. కొంత మంది దుండగులు ఆ ప్రాంతంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. మండల కేంద్రంలోని గుంజేడు రోడ్డుకు లోపల భాగంలో శ్రీ సీతరాములవారు వెలిశారు. కొంతమంది ఈవిషయం తెలియడంతో ఆ ప్రాంతంలో పూజలు కూడా నిర్వహిస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం | అక్టోబర్ 15, 2024 www.navatelangana.com

ప్రొఫెసర్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు తీరని లోటు

సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు అణగారిన ప్రజానీకానికి తీరని లోటు అని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... సాయిబాబా జీవిత కాలం అణగారిన ప్రజల హక్కుల గొంతుకగా పోరాడారని అన్నారు. పౌర హక్కుల నాయకుడిగా ప్రజా సమస్యలను తన కలం ద్వారా నవతరం విద్యార్థి లోకానికి ఎన్నో జీవిత పాఠాలు నేర్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సాయిబాబా ఏ నేరం చేయకుండానే కేంద్ర మనువాద ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా నాగపూర్ జైల్లో నిర్బంధించిందని మండి పడ్డారు. సాయిబాబా మొక్కవోని ధైర్యంతో జైలు గోడలను బద్దలు కొట్టు కొని ముంబై హై కోర్టు ఇచ్చిన తీర్పుతో బయటకు వచ్చి ఆరు నెలలు గడ వకముందే అనారోగ్య సమస్యతో తుది శ్వాస విడవడం బాధాకరం అన్నారు. ఆదివాసుల భూమిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వ పన్నాగాలను బయటపెట్టిన సాయిబా బాను నిర్బంధించిందన్నారు. పాలకుల నిర్బంధాలను అధిగ మించిన సాయిబాబాహైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు సాయిబాబా స్ఫూర్తితో భూమి, భుక్తి, విముక్తి పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్, రాకేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి బోధనలు, అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-టేకుమట్ల

బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని కొనసాగించాలి ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. సోమవారం జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ అధ్యక్షతన అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన రోజును పురస్క రించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు కొనియాడారు. 2568 సంవత్స రాల క్రితం అశోక చక్రవర్తి బౌద్ధ మతాన్ని స్వీకరించాడని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి బుద్ధుని బోధనలు అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లారని అన్నారు. దేశం కోసం తన కుటుంబం తో పాటు జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ బాటలలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అం బేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైనాల రవీందర్, దాసారపు సదానందం, నాంపల్లి వీరేశం, శాస్త్రాల కిరణ్, ఎడ్ల రమేష్, గోనె శ్రీనివాస్, మచ్చ ప్రభాకర్, అంబేద్కర్‌వాదులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

గేదెలు, ఆవులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్టు చెన్నారావుపేట మండల పశు వైద్యాధికారి జాటోతు మంజీలాల్ తెలిపారు. మంగళవారం నుండి నవంబర్ 7వ తేదీ వరకు ఈ కార్యక్రమం గ్రామాలలో కొనసాగుతుందని తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నెక్కొండ : నెక్కొండ ప్రాథమిక పశు వైద్య కేంద్రం ఆధ్వర్యంలో నేడు మంగళవారం నుంచి ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పశువైద్య కేంద్రం వైద్యాధికారి మమత ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి నవంబర్ 16 వరకు గ్రామాల వారిగా టీకాల పంపిణీ ఉంటుందన్నారు. రైతులందరూ పశువులకు టీకాలు వేయించాలన్నారు.

పర్వతగిరి : పశువుల్లో ప్రధానంగా సోకే గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి వేయించాలని చింతనెక్కొండ పశు వైద్యాధికారి డాక్టర్ గటిక రాజేష్ తెలిపారు. నేడు ఉదయం 8 గంటలకు గ్రామంలోని పశు వైద్యశాలలో తమ పశువులకు (ఎద్దులు, ఆవులు గేదె)లకు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్‌డే)ను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధి ఔత్సాహిక ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ లకు సంబంధించి రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పోలీస్ ఫ్లాగ్‌డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 3 ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్ ద్వారా, 10x8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్‌ఓకు అందజేయాలన్నారు. జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన, ఫోటోలను, షార్ట్ ఫిల్మ్ లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని అన్నారు. మరిన్ని వివరాల కోసం 8712658164లో పీఆర్‌ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు....

మూఢనమ్మకాలు,ఇతర సామాజిక రుగ్మతలు
అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన
ప్రక తి వైపరిత్యాల్లో పోలీసుల సేవ
ఇతర సందరాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను
సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్
మత్తు పదార్థాల సేవనం వాటి అనర్థాలు లాంటి అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి ఉంటుంది.

పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వం పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాల రిప్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జయశం కర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. కళాశాలల బంద్ తో పేద విద్యార్థుల చదువులకు నష్టం జరుగుతుందన్నారు.

తక్షణమే ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గత ఆరేండ్ల నుండి ఎనిమిది వేల కోట్ల పైగా ఉన్న పెండింగ్ ఫీజు రీయిం బర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని కోరారు. ఫీజులు విడుదల చేయకపోవడం వల్ల చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తై ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపి స్తున్నామని అన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులు నష్టం లేకుండా నిధులు విడు దల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం మాదిరిగా విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించిందని అన్నారు. విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడు దల చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

హన్మకొండ హంటర్ రోడ్డు నంది హిల్స్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి పీకే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ రంగారెడ్డి ఇటీవల మరణించారు. సోమవారం బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట మహాముత్తారం బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రేపు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్

రేపు బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందని అన్నారు. కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని చెప్పారు. అలాగే బస్సు సౌకర్యం కూడా ఉచితంగా ఉంటుందని తెలిపారు. ఎవరైనా కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఉంటే 6300036732లో సంప్రదించాలని కోరారు.

జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన

దుండుగులను కఠినంగా శిక్షించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత

నవతెలంగాణ-మహదేవపూర్



వరంగల్ దేశాయిపేటలోని మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వం సం చేసిన దండుగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ నేత డిమాండ్ చేశారు. మహదేవపూర్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం రాత్రి మద్యం మత్తులో కొంతమంది దుండగులు జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసి తలను విరగొట్టారని అన్నారు. విషయం తెలుసుకున్న వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ ప్రత్యేకంగా పూలే విగ్రహాన్ని తెప్పించి ప్రతిష్టించారని అన్నారు. ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా కొత్త విగ్రహాన్ని ప్రతిష్టింపజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే స్థలంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కొంతమంది ధ్వంసం చేశారని గుర్తు చేశారు. అప్పటి సీఐ నిందితు లను పట్టుకుంటామని హామీ ఇచ్చి విఫల మయ్యారన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, మహనీయుల విగ్రహాలు ఉన్న అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.